ముగిసిన పుష్పగిరి బ్రహ్మోత్సవాలు

స్వామికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

వల్లూరు: పవిత్ర పుణ్య క్షేత్రం దక్షిణకాశీగా పేరొందిన పుష్పగిరి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ కామాక్షి వైద్యనా థేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి త్రిశూలం, సుదర్శన చక్రా నికి పంచమ నదిలో వైభ వంగా చక్రస్నానం నిర్వహించారు. స్వామివారి చక్రస్నానం అనంతరం భక్తులు నదిలో స్నానాలు ఆచరించారు. అనంతరం పుష్పగిరి చెన్నకేశవ స్వామి ఆలయంలో గజ స్థంభం నందు గజారోహణ పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి : కలెక్టర్

భగీరథ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కడప అర్బన్

పట్టుదలకు, త్యాగానికి మారుపేరు భగీరథ మహర్షి అని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతిని కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారన్నారు. లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారన్నారు. పురాణాల ప్రకారం నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. ఆయన్ను స్మరించుకోవడం, జయంతి వేడుకలు జరుపుకోవడం అందరికి ఆనందదాయకమన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత వాటిని పాటించాలని ఆయన సూచించారు. మహనీయుల జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వేడుకలను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. భగీరథ దీక్షతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెసి గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి వెంకట సుబ్బయ్య, కలెక్టరేట్ ఏఓ విజయ్ కుమార్, సగర కార్పొరేషన్ డైరెక్టర్ మురళీధర్, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు వీర మోహన్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు నీలం బాలగంగాధర్ తిలక్, సగర సంఘం కోశాధికారి విశ్వప్రసాద్, మార్కెట్ కమిటీ మెంబర్ వెంకటసుబ్బయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

సిపిఎం-సిపిఐ రాజకీయ ప్రచార భేరిలో నాయకులు

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

కార్పొరేట్ కంపెనీలకు కాపలా కాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం వచ్చిందని సిపిఎం, సిపిఐ నాయకులు అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన సిపిఐ-సిపిఎం ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పాత బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి శివ నారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మండి ఈ దేశానికి కాపలా దారుడిగా వుంటానని ఎన్నికలకు ముందు ప్రగ్భలాలు పలికిన మోడీ అధికారాన్ని హస్తగతం చేసుకొన్న తర్వాత పేదల రక్తాన్ని పీల్చి కార్పొరేట్ గద్దలకు దోహదపడే విధంగా చట్టాలను చేస్తున్న జిత్తుల మారి మోడీని గద్దెదింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు దేశాన్ని 14 మంది ప్రధానులు కాలంలో రూ.50 లక్షల కోట్లు అప్పు చేసిపోతే, మోడీ ఎనిమిది సంవత్సరాల ఏలుబడిలోనే దాదాపు లక్ష కోట్లు అప్పులు చేశారని తెలిపారు. నోట్ల రద్దు చేసి నల్లధనాన్ని వైట్ మనీగా మార్చి, పేదల అకౌంట్లో డబ్బులు వేస్తామన్నారన్నారు. ఎపికి మోడీ ప్రభుతం చేసింది ఏమీలేదన్నారు. విభజన హామీలు ఒక్కటైనా అమలు చేసిందా అని ప్రశ్నించారు. కడప ఉక్కును ఎందుకు విస్మరించారన్నారు. విశాఖ ఉక్కు కాపాడుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ప్రసాద్, నాయకులు దాసు, ప్రసాద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మి నారాయణ, శ్రీను, విజయ్, దండు రవి, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు మునిస్వామి, చెన్నయ్య, నరసింహులు, సుబ్బన్న, సుభాష్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

బిజెపి ఎంపీని అరెస్టు చేయాలి

రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా నిరసన

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రెజ్లర్లను వేధించిన బిజెపి ఎంపీ బిజు భూషణ్ శరన్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రజాప్రతినిధులు వారే మహిళలను వేధించడం దుర్మార్గంమని పేర్కొన్నారు. రెజ్లర్ల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మహిళలను లైంగికంగా వేధించడం దారుణమని తెలిపారు. బిజెపి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి అని విమర్శించారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో దళితులకు మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగికంగా వేధించిన ఎంపీని అరెస్టు చేయాలని ఒక మైనర్ బాలిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అరెస్టు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. తక్షణం రెజ్లర్ల జాతి అధ్యక్షుడి నుంచి తప్పించి వెంటనే ఎంపీని భర్త చేయాలన్నారు. నాలుగు రోజులుగా ఆందోళన జరుగుతున్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. కుస్తీ పోటీల్లో ప్రతిభ కనబరిచే వారిని. ఆక్టివ్‌గా ఉన్న వారిని ప్రోత్సహించాల్సిన ఎంపీ వింతగా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. ఆల్ ఇండియా పిలుపులో భాగంగా కడపలో ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్, లక్ష్మి నారాయణ, మన్సూర్, కృష్ణారెడ్డి, కమాల్ బాషా, శ్రీను పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న డివైఎఫ్ఐ నాయకులు

గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ నెల 28న కడప నగరంలోని పెద్దదర్గా, ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయం పర్యటన నేపథ్యంలో కడప విమానాశ్రయం వద్ద ముందస్తు భద్రతా ఏర్పాట్లను ఎస్‌పి అన్బురాజన్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. **ఒంటిమిట్ట :** కోదండ రామయ్య దర్శనానికి గవర్నర్ విచ్చేస్తున్న సందర్భంగా కలెక్టర్ విజయ్ రామరాజు ఏర్పాట్లును పరిశీలించారు. టిటిడి అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు వేదపండితులు ప్రత్యేక ఆహ్వానం పలికి ఆలయ గర్భగుడిలో స్వామి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, వెంకటరమణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. **కడప :** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనను అధికారులందరు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ స్పందన హాలులో రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్ పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. గవర్నర్ పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఒంటిమిట్టలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి అన్బురాజన్

మట్టి మాఫియాను నిరోధించండి : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప

డిఆర్ఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మట్టి మాఫియాను నిరోధించాలని కోరుతూ గురువారం ఎఐసిసి సభ్యులు బండి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్ జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ప్రయోజనకరంగా ఉండటం కోసం రైతుల భూములు సారవంతం చేసుకునేందుకు చెరువుల మట్టిని వ్యవసాయ భూములలోనికి తరలించుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగింది. ఇందుకుగాను ఆర్డీవో, తహశీల్దారు, ఇరిగేషన్ ఇఇ అనుమతించాల్సిన అవసరం ఉందన్నారు. ఇసుక మాఫియా బకాసురులు ఇసుక తరలింపు ద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. భవిష్యత్తు తరాల మట్టి అవసరాల కోసమై మట్టి మాఫియా నుండి నియంత్రించి అధికారులు ఇప్పటికైనా అనుమతులు మంజూరు చేసేటప్పుడు ఏ రైతుకు, ఏ సర్వే నంబర్లో, ఎంత భూమికి, ఎప్పటినుంచి ఎప్పటి వరకు అనుముత్తుల మంజూరు చేయడానికి నిర్దేశిత మార్గదర్శకాలు అనుసరించే విధంగా అధికారులను ఆదేశించే విధంగా ప్రజా ప్రయోజనార్థం కోరారు.

రక్తకొరత లేని సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి-కడప అర్బన్

ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి రక్తకొరత లేని సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలని సిఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సునీల్, జయంత్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని సంధ్య సర్కిల్లో బ్లడ్2లివ్ వ్యవస్థాపకులు పట్టుపోగుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన ఉద్యమానికి తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. పట్టుపోగుల పవన్ చేస్తున్న కృషిని అభినందించారు. రక్తదానం చేసిన 15 మంది రక్తదాతలను అతిథులు అభినందించారు. కార్యక్రమంలో రిమ్స్ బ్లడ్ బ్యాంకు డాక్టర్ ప్రవీణ్, శారదా, టెక్నిషన్స్ హరి భాస్కర్, పద్మ, పుల్లయ్య, హరి, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఎసిఎ సౌత్ జోన్ చైర్మన్‌గా పురుషోత్తం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కడప

పురుషోత్తంను సన్మానిస్తున్న ప్రతినిధులు

ఎసిఎ సౌత్ జోన్ చైర్మన్‌గా కె.పురుషోత్తంరావు, కన్వీనర్‌గా ఎ.రెడ్డిప్రసాద్ గురువారం కడపలోని ఎసిఎ స్టేడియం కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పురుషోత్తంరావు మాట్లాడుతూ త్వరలో ఎసిఎ స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్‌లు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు వై.శివప్రసాద్, అబ్దుల్ రెహమాన్ ఫరూక్, స్టేడియం సిబ్బంది, నరసరావుపేట ఇన్‌ఛార్జి గ్రౌండ్స్ మెన్ సీతాపతి, అనంతపురం క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి మధు ఆచారి పాల్గొన్నారు.

యూత్ పాలసీపై వాలంటీర్ల సర్వే

కడప: ప్రభుత్వ పురుషుల కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ నాగరాజు నేతృత్వంలో గురువారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూత్ పాలసీపై సర్వే నిర్వహించారు. నగరంలోని నిరంజన్ నగర్‌లో కేంద్ర, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారుల ఆదేశాల మేరకు యూత్ పాలసీపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

'అంకితభావంతో ప్రజలకు సేవలందిస్తా'

కలసపాడు: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన బాధ్యతాయుతమైన పనిని అంకితభావంతో పనిచేసి, ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తాననిఎపి టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తాను చిన్నతనం నుండి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటూ, ఆనాటి నుండి ఈనాటి వరకు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చేందుకు పనిచేస్తున్నాని తెలిపారు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆశీస్సులతో ఎపి టూరి జం శాఖ డైరెక్టర్‌గా ఇచ్చిన బాధ్యతను తప్పక నెరవేరుస్తానని పేర్కొన్నారు.

రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నేడు విభిన్న ప్రతిభావంతులకు జాబ్‌మేళా

ప్రజాశక్తి-కడప అర్బన్

యూత్ ఫర్ జాబ్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 28న విభిన్న ప్రతిభావంతులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు కలెక్టరేట్లోని డి బ్లాక్‌లో ఉన్న డ్రామా సమావేశ మందిరం జాబ్ మేళ ప్రారంభం అవుతుందని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులై 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉన్న విభిన్న ప్రతిభావంతులు హాజరుకావాలని పేర్కొన్నారు. కడప, తిరుపతి, కృష్ణగిరిలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఘనంగా బసిరెడ్డి 46వ వర్ధంతి

ప్రజాశక్తి-కడప అర్బన్

స్వాతంత్ర్యోద్యమ యోధుడు, మాజీమంత్రి పెంచికల బసిరెడ్డి 46వ వర్ధంతి సందర్భంగా గరువారం నగరంలో సంధ్యాసర్కిల్‌లో ఉన్న పెంచికల బసిరెడ్డి విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆయన కుమారుడు, బసిరెడ్డి లా కాలేజి కరస్పాండెంట్ పెంచికల రఘునాథరెడ్డి, ప్రసిద్ధ రచయిత కేతు విశ్వనాథ రెడ్డి, ప్రముఖ కథా రచయిత పాలగిరి విశ్వప్రసాద్, పెండ్లిమర్రి మండల ప్రెసిడెంట్ వరలక్ష్మి, బసిరెడ్డి లా కాలేజీ ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డి, కళాశాల లెక్చరర్లు, నాగార్జున స్కూల్స్ కరస్పాండెంట్ శివశంకరరెడ్డి, వైసిపి నేతలు చంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు జనుములు పంపిణీ

ప్రజాశక్తి- చెన్నూరు

జనుములు పంపిణీ చేస్తున్న అధికారులు

మండలంలో మొదటి విడతగా 18 క్వింటాళ్ల జనుములు విత్తనాలు రైతులకు పంపిణీ చేయుటకు రైతు బరోసా కేంద్రంలో ఉంచామని అధికారులు తెలిపారు. రామనపల్లెలో 10 క్వింటాళ్ల, చెన్నూరు-1, 3లో 5 క్వింటాళ్ల, కనపర్తిలో 3 క్వింటాళ్ల జనుములు ఉంచామన్నారు. కిలో ధర రూ.84 రైతు వాటా రూ.42 సబ్సిడీ రూ.42 గా ఉందన్నారు. రైతుకు ఉన్న విస్తీర్ణాన్ని బట్టి ఎకరాకు 10 కిలోల చొప్పున గరిష్టంగా 50 కిలోలు ఇస్తామని కడప సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్బారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఒ శ్రీదేవి, చరణ్ కుమార్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, సృజన పాల్గొన్నారు.

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ఆర్ఐఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కడప అర్బన్: సెలవు దినాలలో తరగతులు నిర్వహి స్తున్న ఇంట ర్మీడి యట్ జూనియర్ కళాశా లలపై చర్యలు తీసుకోవాలని గురువారం ఆర్ఐఒ రమణ రాజుకి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ నాయ కులు రాజేంద్ర ప్రసాద్, గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ మొదటి సంవత్సరం అయిపోయినా విద్యార్థులకు రెండవ విద్యా బోధన చేస్తున్న జూనియర్ కళాశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని విద్యా సంస్థలలో కోచింగ్‌ల పేరుతో ఇంటర్మీడియట్ పాఠ్యాంశాలు బోధిస్తున్నారని తెలిపారు. . లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

30లోపు కేజీ సెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

కడప అర్బన్ : ఉచిత విద్య, ఉచిత హాస్టల్ వసతి కోసం ఉమ్మడి రాయలసీమ జిల్లాల నుంచి ఇంజినీరింగ్ రంగంలో చేరబోయే విద్యార్థులకు (కందుల గ్రూప్ ఆఫ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) కేజీ సెట్ 2ɜ23 దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 30 చివరి తేదీ అని కందుల విద్యాసంస్థల ఎమ్‌డి చంద్ర ఓబుల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు ఉచితం అని, కాలేజీ వెబ్సైట్ www.ksrm-ce.ac.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇంటర్మీడియట్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినపేద విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మే 1, 2, 3, 4వ తేదీలలో రోజుకు రెండు విడతలలో కళాశాలలోనే ఆన్లైన్ విధానంలో పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కేజీ సెట్-2ɜ23 పరీక్షలో టాప్ నాలుగు ర్యాంకులలో, మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు బి.టెక్ ఉచిత విద్యతో పాటు, వసతిని కెఎస్ఆర్ఎం కల్పిస్తామని పేర్కొన్నారు. రెండవ ర్యాంక్ సాధించిన (విద్యార్థినికి) కేఎల్ఎం మహిళా కళాశాలలో ఉచిత విద్య తో పాటు, వసతిని కల్పిస్తామని తెలిపారు. మూడవ, నాల్గవ ర్యాంక్ సాధించిన విద్యార్తినికి ఉచిత వసతి సౌకార్యం కల్పిస్తామని పేర్కొన్నారు.

ఘనంగా ఈద్ మిలాప్

కడప అర్బన్: నగరంలోని బళ్లారి రోడ్‌లో ఉన్న సంఘం కార్యాలయంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని మదీనా ఇంజినీరింగ్ కాలేజ్, బుఖారియా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్బర్ బుఖారి, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ ముహమ్మద్ బుఖారి, సెక్రటరీ షేక్ నసీరుద్దీన్ మాట్లాడుతూ ఈద్ మిలాద్ కార్యక్రమాలతో ప్రేమనుబంధాలు బలపడి, జీవితంలో కొత్త ఆనందాలు చిగురుస్తాయన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సయ్యద్ తయిబ్ బుఖారి, మహబూబ్ హుస్సేన్, కార్పొరేటర్ మక్బూల్, నయీముద్దీన్, అమీర్ బాబు, అష్రఫ్ అలీ ఖాన్, డాక్టర్ నజీముద్దీన్, పి.ముక్తియార్, ఎస్.కె.నసీరుద్దీన్ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో తగ్గిన ఉత్తీర్ణత

కడప అర్బన్: ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం 46 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 60 శాతం ఉత్తీర్ణత సాధించడంతో జిల్లా రాష్ట్రంలో వెనుకబడటానికి కారణం అధికారులేనని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని పిడిఎస్‌యు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రిన్సిపాల్స్ పాలన సామర్థ్యాలను క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయలేదని పేర్కొన్నారు. ఇంటర్ అధికారులకు కార్పొరేట్, ప్రైవేట్, ఎయిడెడ్ యాజమాన్యాలతో బలమైన సంబంధాలు కలిగి ఉండడం, లాలూచీపడి ప్రయోజనాలకు పెద్దపీట వేశారని విమర్శించారు. సమావేశంలో నాయకులు స్వరూప్ తేజ, శ్రీహరి, వినోద్ పాల్గొన్నారు.

ప్రజల్ని బిచ్చగాళ్లు చేసిన ప్రభుత్వం : టిడిపి

కడప అర్బన్: ప్రజల్ని వైసిపి ప్రభుత్వం బిచ్చగాళ్లను చేస్తుందని టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య విమర్శించారు. గురువారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది వైసిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీన, ముస్లిం మైనార్టీ వర్గాలకు చాలా మేలు చేకూర్చారని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఎస్సీలకు 27 పథకాలు ఎత్తేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాదెల దస్తగిరి, తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేశు యాదవ్, డివిజన్ ఇన్చార్జులు బండి జయ శేఖర్, కొండ్రెడ్డి జనార్దన్‌రెడ్డి, గాజులపల్లె రాఘవ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- వల్లూరు

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లిల్లెమ్మ

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ లిల్లెమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గణేష్ పురంలో పోలేపల్లి ఫౌండేషన్ సహకారంతో ఉచిత మహిళ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఆర్థికంగా ఎదిగేందుకు ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యావసరాల కోసం ఉపాధి కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థను అభినందించారు. ట్రైనర్ విజయ మాట్లాడుతూ 30 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ ఆరు నెలల పాటు అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, ఉత్తమ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి అర్హులం కాదా?

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

దరఖాస్తులను చూపుతున్న మహిళలు

మండలంలోని రంగసముద్రం గ్రామ పంచాయతీ గిరినగర్ ప్రజలు జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు పొందడానికి అర్హులం కాదా అని ప్రశ్నించారు. గత ఆగస్టు నెలలో పది మంది ఇళ్ల స్థలాల కోసం అప్లికేషన్లు వాలంటీర్ మధుకు అందజేశారు. విఆర్ఒ రామలక్ష్మమ్మకు ఇచ్చారు. ఆమె ఫార్వర్డ్ చేయకపోవడంతో బాధితులు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధాకు వినతిపత్రం అందజేశారు. అయినా ఫలితం లేదని వాపోయారు. గురువారం పోరుమామిళ్లలోని తహశీల్దార్ కార్యాలయంలోకి వచ్చి సంప్రదించగా ఆయనఅందుబాటులో లేరు. ఈ సందర్భంగా బాధితులు పోతుగంటి మాబున్ని, హసీనా, జాలా సుహాసిని, దేవిరెడ్డి లక్ష్మీ, స్వర్ణ కుమారి, నారాయణమ్మ, మైత్రి, పసుపులేటి కుమారి, బత్తుల శాంతి విలేకరులతో మాట్లాడుతూ 8 నెలల నుండి తహశీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగిన మా అప్లికేషన్లు ఎందుకు స్వీకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఎందుకు జగనన్న కాలనీలో స్థలాలు అందుబాటులోకి రాలేదన్నారు. ఈ విషయమై వాలంటీర్ మధును వివరణ అడగ్గా వీఆర్వో రామలక్ష్మమ్మ, తహశీల్దార్ విజయ కుమారికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి జగనన్న ఏర్పాటు చేసిన కాలనీలలో చోటు కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

ఆరాధన గురుపూజా మహోత్సవములు-2023



(27-04-2023 నుండి 02-05-2023 వరకు)
జరుగు ముఖ్యదినములు స్వామి వారి సజీవ సమాధి
వైశాఖ శుద్ధ దశమి 30-04-2023
మరియు బ్రహ్మరథోత్సవము 01-05-2023.

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి సజీవ సమాధి ప్రాంగణంలో మఠాధిపతుల పర్యవేక్షణలో తేది.01.01.2001 నుండి ప్రారంభమై నిత్య అన్నదానము నిర్విరామముగా జరుగుచున్నది. దాతలు విరివిగా విరాళములు పంపి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

దాతలు రూ.2,116-00 పైన ఇచ్చు విరాళములను బ్యాంక్‌లో భద్రపరచి వచ్చు వడ్డీతో అన్నదానము జరుపబడును. అన్నదాతలు విరాళాములు మనిఆర్డర్స్ ద్వారా లేదా యస్.బి.ఐ./యూనియన్ బ్యాంక్/ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, బ్రహ్మంగారిమఠం మీద డి.డి.ల/ ఆన్‌లైన్ రూపంలో పంపవచ్చును. దాతలు ధాన్య వస్తువుల రూపముగా సమర్పించదలచిన మఠము కార్యాలయమునందు సమర్పించగలరని మనవి చేయుచున్నాము.

ఇట్లు: ఫిట్‌పర్సన్/ మేనేజరు
జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల వారు మఠం.
కందిమల్లాయపల్లె - 516503. కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్.

రోడ్డుపై ఉన్న మట్టి కుప్పలు

ప్రమాదకరంగా మట్టి కుప్పలు

ప్రజాశక్తి - దువ్వూరు

స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులో కేబుల్ లాగేందుకు గుంతలు తీశారు. ఈ సందర్భంగా మట్టిని రోడ్డు పక్కగా కుప్పగా వేశారు. అయితే అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయలేదు. మట్టి కుప్పలు వేయడంతోపాటు రోడ్డుపైనే కంకర అడ్డంగా వేశారు. ఇవి రాత్రి వేళ ప్రయాణించే వారికి ప్రమాదకరంగా ఉన్నాయి. ముఖ్యంగా బైక్‌లపై వెళ్లే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ద్వి చక్రవాహనదారులు కోరుతున్నారు.

మోడీ భయంతోనే చంద్రబాబు చెక్క భజన

- పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రిపబ్లికన్ టివి నిర్వహించిన ముఖాముఖిలో మోడీ విజన్ ఉన్న నాయకుడని, ఆయన విధానాలకు, చర్యలకు మద్దతు పలుకుతానని చంద్రబాబు చెక్క భజన చేయడం శోచనీయమని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీల నాయకులైన చంద్రబాబు, జగన్, పవన్‌కు మోడీ, అమిత్ షా అంటే భయమని చెప్పారు. బిజెపి చేతిలో వారు కీలు బొమ్మలని విమర్శించారు. నరేంద్ర మోడీ విజన్ అంటే ఏంటని తులసిరెడ్డి ప్రశ్నించారు. దేశాన్ని అప్పులపాల్జేయడమా అని ఎద్దేవా చేశారు. దేశాన్ని అదానీ ప్రయివేట్ లిమిటెడ్ చేయడమా అని విమర్శించారు. ఫిరాయింపులను ప్రోత్సాహించి బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం మోడీ విజన్ అన్నారు. 40 శాతం కమీషన్‌లతో ప్రభుత్వాలను నడపడం అన్నారు. దేశానికి అచ్చేదిన్‌కు బదులు చచ్చేదిన్ తేవడం మోడీ విజన్ అని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన ప్రత్యేకహోదాకు పంగనామాలు పెట్టిన మోడీకి చంద్రబాబు మద్దతు పలకడం దుర్మార్గం మరొకటి ఉండదని తెలిపారు. ఇప్పటికైనా టిడిపి, జనసేన, వైసిపి బానిసత్వాన్ని తెలుసుకోవాలని రాష్ట్ర ప్రజానీకానికి తులసిరెడ్డి పిలుపునిచ్చారు.

నేడు బద్రిపల్లెలో గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని బద్రిపల్లె గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి టి.లక్ష్మయ్య తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి వస్తారన్నారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఏవైనా సమస్యలుంటే ఎమ్మెల్యే దృష్టికి తేవాలని ఎంపిపి ప్రజలను కోరారు. సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వాలంటీర్లు అందుబాటులో ఉండాలని సూచించారు.

'ఉక్కు' నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్ర విభజన చట్టంలోని హామీల మేరకు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గున్నపాటి వెంకటరమణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఖాజీపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికి ఏడేళ్లు కావస్తోందన్నారు. శిలఫలకాలకే పరిమితం తప్ప నిర్మాణానికి నోచుకోలేదని విమర్శించారు. ఉక్కు ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా లక్ష ఉద్యోగాలు, పరోక్షంగా లక్షా 50 వేలు ఉద్యోగ అవకాశాలు ఉన్నా ప్రభుత్వాలు ముందడుగు వేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోనే అత్యంత కరువు పీడిత ప్రాంతం కడప జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు ఇతర ప్రాంతలకు వెళుతున్నారని తెలిపారు. ఉక్కు ఫ్యాక్టరీ పనులను వెంటనే చేపట్టని పక్షంలో అన్ని విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు.

సమస్యలు ఉంటే తెలియజేయండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

సమస్యలు ఉంటే స్పందన కార్యక్రమం దృష్టికి తేవాలని పట్టణంలోని 15,16 సచివాలయ సెక్రెటరీ, అడ్మిన్ సాయిచరణ్ సూచించారు. గురువారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిచరణ్ మాట్లాడుతూ తమ సచివాలయ పరిధిలోని ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ వంటి వాటిపై అర్జీలు పెట్టుకోవచ్చన్నారు. సచివాలయంలోని అన్ని విభాగాల వారు అందుబాటులో ఉంటామన్నారు. సెలవు రోజుల్లో కాకుండా ప్రతి రోజు కార్యక్రమం ఉంటుం దన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పంచాయితీ కార్యదర్శి గురు మహేంద్రరెడ్డి ప్రజలను కోరారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పి.బొమ్మేపల్లి గ్రామసచివాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఇది గ్రామ ప్రజలకు సువర్ణ అవ కాశమన్నారు. సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA.

I.P.No. 18/2023

P.Brahmanandam, S/o P.Narayana, Hindu, aged 50 years, residing at D.No.5/121, Bayanapalli Village, Chennur Mandal, Y.S.R.(Dt), Aadhar No. 321267769323. **...Petitioner**

Vs

1. Gujipeneni Rajasekhar, S/o Subbanna, Hindu Aged about 35 years, agriculture, residing at D.No.4/210, Bayanapalli Village, Chennur Mandal, Y.S.R.(Dt). Cell. 9959456649.
2. Kandula Subhadra, W/o Subba Reddy, Hindu aged about 65 years, Housewife, residing at D.No.4/196, Bayanapalli Village, Chennur Mandal, Y.S.R.(Dt). Cell. 9949376650.
3. Manne Nagamma, W/o Chenna Reddy, Hindu, aged about 70 years, House wife, residing at D.No.3/300, Bayanapalli Village, Chennur Mandal, Y.S.R.(Dt), Cell:9440772175.
4. Kandula Vishwanadha Reddy, S/o Subba Reddy, Hindu, aged about 60 years, Agriculture, residing at D.No.4/15, Bayanapalli Village, Chennur Mandal, Y.S.R.(Dt). 8019569187.
5. G.Ravindra Reddy, S/o Venkata Rami Reddy, Hindu, aged about 49 years, Agriculture, residing at D.No.9-93A, Chennur Mandal, Y.S.R.(Dt). 7386685894.
6. Porumamilla Adi Lakshumma, W/o Seshaiah, Hindu, aged about 50 years, House wife, residing at D.No.9-104, Chennur Village & Mandal, Y.S.R.(Dt). 8886104375.
7. Chadipiralla Lakshmi Reddy, S/o Lakshmi Reddy, aged about 65 years, Agriculture, Residing at D.No.4/88,beside Saibaba Temple, Chennur Village & Mandal, Y.S.R.(Dt). 91008376379.
8. Madhava Reddy, S/o Rami Reddy, Hindu, Aged about 40 years, Agriculture, Residing at D.No.6/74, Chennur Village & Mandal, Y.S.R.(Dt). 9059022175.
9. Kesha Pratap Reddy, S/o Subba Reddy, Hindu, Aged about 45 years, residing at D.No.6/132, Opposite Pindimachine, Jammalamadugu Village & Mandal, Y.S.R.(D.T.). 9963185751.
10. Vasudeva Reddy, S/o Yella Reddy, Hindu, aged about 45 years, residing at D.No.2/15, Bayanapalli Village, Chennur Mandal, Y.S.R.(Dt). 9959224116.
11. Gona Venkata Lakshumma, W/o Narayana Reddy, Hindu, aged about 70 years, residing at D.No. 4/987, Bayanapalli Village, Chennur Mandal, Y.S.R.(Dt). 9989894429.

...Respondents

నోటీసు

పైన తెలిపిన పిటిషన్‌ను పిటిషనరు పై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు పిటిషను నందు ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల సదరు కోర్టు నందు వాయిదా రోజున అనగా 03.05.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

పి.గంగాధర్, B.Sc.,B.L.,

అడ్వకేట్, కడప.

ఆటోవాలా.. పూట గడిచేదెలా..?

పెరిగిన ఇంధనం ధరలు - ఆర్‌టిఎ, పోలీస్ అధికారుల వేధింపులు - అనారోగ్యానికి గురవుతున్న డ్రైవర్లు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మండలానికి చెందిన మహబూబ్ బాషా అనే యువకుడు కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగలేక 10వ తరగతి వరకు చదివి మానేశాడు. అనంతరం కుటుంబం పోషణ నిమిత్తం ఆటో నడుపుకుంటూ ఉపాధిని పొందు తున్నాడు. రోజూ కష్టపడితే ఖర్చులుపోనూ సాయంత్రానికి మిగిలేది రూ.200 నుంచి రూ.300 మాత్రమే. పెరిగిన ఇంధన, నిత్యావసర ధరలతో మరింత పేదరికానికి గురవుతున్నామని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. అంతేగాక రోడ్లపై నిరంతరం డ్రైవింగ్ చేయడం వల్ల నిత్యం రోగాల బారినపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు అప్పుడప్పుడు ఆర్‌టిఎ, పోలీసులు అధికారుల వేధింపులతో జీవన పరిస్థితి మరింత కష్టమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ జిల్లాలో ఆటోవాలాల పరిస్థితి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 20 వేల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారు. తెల్లవారుజాము నుండి ఆటో నడిపితేగానీ కుటుంబం గడవని పరిస్థితి. ఉదయం 6 గంటల నుండి ఆటో అడ్డాల మీదకు వస్తే రాత్రి 8 గంటల వరకు అక్కడే గడపాల్సి వస్తోందని ఆటోవాలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు ఒక ఆటోలో ప్రయాణికులను బట్టి 1 నుండి 5 వరకు ట్రిప్పులు తిరుగుతారు. ఖర్చులుపోనూ రోజుకు రూ.200 నుండి రూ.300 మిగులుతుందంటున్నారు. ఈ

డబ్బుతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో తెలియడంలేదని వారు ఆందోళన చెందుతున్నారు. ఇక కిరాయికి ఆటో తీసుకుని నడిపే వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. ఆటో యజమానికి రోజుకు ఇవ్వాల్సినవి కచ్చితంగా ఇచ్చి తీరాల్సిందే. నిత్యం ప్రయాణికులతో ఒళ్లు హూనం చేసుకుంటూ జీవనాన్ని నెట్టుకొస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వారు చేస్తున్న డిమాండ్లు : రుణ సౌకర్యం కల్పించి, ఆటో ఇప్పించాలి. ఇఎస్ఐ కార్డులు అందించాలి. ఆర్‌టిఎ, పోలీసులు అధికారులు వేధింపులు ఆపాలి. 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలి. ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి. ప్రమాద బీమా వర్తింపజేయాలి. ఉచితంగా లైసెన్స్ ఇవ్వాలి.

పెరిగిన ధరలతో ఇబ్బందులు

పెరిగిన ధరల వల్ల ఆటో నడిపే పరిస్థితి లేదు. రోజు వచ్చే డబ్బులతో ఇల్లు గడవడం కష్టంగా ఉంది. అందులో ఆటో నెలవారి కంతులు చెల్లించాలంటే అప్పులు చేయాల్సి వస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల పూట గడవడం గగనమైంది. పిల్లలను పాఠశాలలో చదివించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం రుణాలిచ్చి ఆదుకోవాలి.

- మహబూబ్ బాషా, ఆటోడ్రైవర్

సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలి

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి. వాటిని జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలి. ఆటో వాలాల బాగు కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఆటో కార్మికులకు రుణ సౌకర్యం కల్పించి, ఆటోలు ఇప్పించాలి. ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ పెరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్ వాహనాలు నడుపుకోవచ్చు అనే తీర్పులో పేర్కొంది. అధికారులు అది పాటించకుండా అపరాధ రుసుం వసూలు చేస్తున్నారు. నాన్ ట్రాన్స్‌పోర్టు వాహనాలపై పోలీసులు, ఆర్‌టిఎ అధికారులు భారీ జరిమానాలు వసూలు చేయకుండా చూడాలి. ఆటో అడ్డాలు ఒకటి రెండు చోట్ల తప్ప ఎక్కడా లేకపోవడంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- విజయ్, సిఐటియు, జమ్మలమడుగు

ఆర్‌బికె ద్వారా ఉత్తమ సేవలు

ప్రజాశక్తి - ఖాజీపేట

సూచనలిస్తున్న డిఎఒ నాగేశ్వరరావు

ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందుతున్నాయని జిల్లా వ్యవ సాయ అధికారి నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని చెన్నముక్కపల్లెలో రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికా ర్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని గ్రామ సచివాలయ ఉద్యాన శాఖ అధికారి రేష్మకు సూచించారు. రైతులకు అవసరమైన అన్ని ఉత్పత్తులను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు.

మండలానికి డ్రోన్లు మంజూరు : ఎఒ

ప్రజాశక్తి - దువ్వూరు

డ్రోన్ నమూనా చిత్రం

మండలానికి సబ్సిడీతో మూడు డ్రోన్లు మంజూరయ్యాయని మం డల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఆధునిక పరిజ్ఞానంతో పనిముట్లు అందు బాటులో భాగంగా వచ్చాయన్నారు. ముఖ్యం గా పిచికారిలో డ్రోన్‌లు ఉపయోగపడుతాయన్నారు. రైతులకు 40 శాతం సబ్సిడీతో ప్రభుత్వం రైతుమిత్ర గ్రూపులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అందజేస్తుందన్నారు. గ్రామాల్లో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్, డిప్లమో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ చదివిన నిరుద్యోగులకు డ్రోన్ ఆపరేటింగ్ శిక్షణనిస్తారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రూపులో రైతులందరూ ఒకే రెవెన్యూ పొలంలోనే ఉండాలని తెలిపారు.

ఇంటర్‌లో విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

విద్యార్థులతో ప్రిన్సిపల్ నారాయణరెడ్డి

శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల ప్రభంజనం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో పులివెందులకు చెందిన శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో పి.దీవెన 470 మార్కులుగాను 454, బైపీసీ విభాగంలో డి.ప్రియా నందిని 440 మార్కులకు 414, అలాగే 15 మందికి 400పై ఇంకా మార్కులు వచ్చాయ న్నారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో పులివెందుల గ్రామానికి చెందిన కే.సాయి కల్పన 1000 మార్కులుగాను 979, ఎంపీసీలో విభాగంలో వెంకటాపురం గ్రామానికి చెందిన డి.జయంత్ కుమార్‌నాయుడు 1000 మార్కులకుగాను 966 మార్కులు సాధించారన్నారు. సెకండ్ సీఈసీలో పులి వెందుల పట్టణానికి చెందిన ఆర్.రిహానా 1000కి 943 మార్కులు, సెకండ్ ఎంఈసిలో విఆర్ చంద్రిక 1000కి 929 మార్కులు సాధించారని ఆయన వివరించారు. ప్రతిఏటా తమ కళాశాల విద్యార్థులు ఘనవిజయం సాధిస్తు న్నారన్నారు. అనుభవం ఉన్న అధ్యాపకులు కార్పొరేట్ విభాగంలో 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల అనుభవం కలిగిన అత్యున్నత ప్రమాణాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. అలాగే అతి తక్కువ ఫీజులతో అయిదేళ్ల నుంచి విద్యనందిస్తున్నామని తెలిపారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో యాజమాన్యం

మార్కులు సాధించడంలో రారాజు 'వివేకానంద'

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షా ఫలితాల్లో మార్కులు సాధించడంలో జమ్మలమడుగు పట్టణంలోనే రారాజుగా వివేకానంద జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీనియర్, జూనియర్ ఎంపీసీ, బైపిసి గ్రూపులలో జమ్మలమడుగు తాలూకాలోనే ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకోవడం హర్షణీయమన్నారు. సీనియర్ బైపీసీలో 982 మార్కులతో దేవ హర్షిని తాలూకా ఫస్ట్ రాగా, 981 మార్కులతో వైష్ణవి ద్వితీయ ర్యాంకు సాధించిందన్నారు. సీనియర్ ఎంపీసీలో 960 మార్కులతో లక్ష్మీ ప్రసన్న తాలూకా స్థాయిలో తృతీయ ర్యాంకు, 959 మార్కులతో చంద్రలేఖ, 958 మార్కులతో కౌముది ఉన్నారన్నారు. జూనియర్ ఎంఎలో ఫిర్దోస్ 470కి 463 మార్కులు సాధించి తాలూకా స్థాయిలో ప్రథమ, తేజస్విని, రవితేజ 461 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారన్నారు. 460 మార్కులతో భవాని భాయ్, సుప్రియ, మహాలక్ష్మికి 458 మార్కులు వచ్చాయన్నారు. అలాగే జూనియర్ బైపీసీలో 440కి 408 మార్కులతో తాలూకా ఫస్ట్ మంజూష, 405 మార్కులతో ఉష, 396 మార్కులతో నందిని, సుహానా 395 వచ్చాయన్నారు. రూరల్ ప్రాంతమైన జమ్మలమడుగులో కార్పొరేట్ కళాశాల ర్యాంకులను ఢీకొట్టేలా మార్కులు సాధించడం కేవలం తమ కళాశాలకు మాత్రమే సాధ్యమైందన్నారు. విద్యార్థులందరికీ అభినందనలు అన్నారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యాజమాన్యం రామిరెడ్డి, రమేష్‌రెడ్డి, గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో 59 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 59 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి నాగలక్ష్మమ్మ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులను గుర్తించి కస్తూర్బా పాఠశాలలో తగిన తర్ఫీదిచ్చి మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మొదటి సంవత్సరంలో 21 మందికిగాను 13 మంది ఉత్తీర్ణత సాధించి 61శాతం, ద్వితీయ సంవత్సరంలో 30 మందికిగాను 17 మంది ఉత్తీర్ణత సాధించి 56 శాతం ఫలితాలు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎం.మహాలక్ష్మి 402 మార్కులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వీర సమీరా, హసీనా 860 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి

ఇంటర్ ఫలితాల్లో దేవి కళాశాల హవా

ప్రజాశక్తి - వేంపల్లె

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు హవా చాటినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎంపిసిలో మహమ్మద్ ఫజిల్ 957 మార్కులు, నందిని 919 మార్కులు, సిఇసిలో ఆస్విక్ 908 మార్కులు, బైపిసిలో లక్ష్మి ప్రసన్న 876 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో చంద్రిక 430 మార్కులు, తహశీన్ 405, బైపిసిలో ఆసియా 396 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరిని గురువారం శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులను ఆయన అభినందనలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ర్యాంకులో సెయింట్ ఆంథోనీ విద్యార్థులు

ప్రజాశక్తి - కలసపాడు

స్థానిక సెయింట్ ఆంథోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు, విద్యనభ్యసించి, అనంతరం ఇంటర్మీడియట్ చదువుల కోసం విజయవాడలోని ఓ ప్రైవేట్ కళాశాలలో చదు వుతున్న కలసపాడు మండలం రామాపురం గ్రామానికి చెందిన బి.కృష్ణారెడ్డి కుమార్తె బి.శ్రావణదుర్గ ఎంపిసిలో 470కిగానూ 465 మార్కులు సాధించింది. అలాగే మండలంలోని తెల్లబాడు ఎంపీపీ స్కూల్‌లో ఉపాధ్యా యుడిగా పని చేస్తున్న ఎం.శేఖర్ బాబు కుమార్తె ఎం.శ్రీపూజిత బైపీసీ విభాగంలో 440కిగాను 433 మార్కులు సాధించి మండలంలో విజయకేతనం ఎగురవేశారు. విషయం తెలుసుకున్న పాఠశాల కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి తల్లిదండ్రులను విద్యార్థులను అభినందించారు.

పూజితను అభినందిస్తున్న చిత్తా ప్రభావతి

మంచి ప్రతిభ సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఇంటర్ ఫలితాల్లో జిల్లా ఫస్టు సాదించిన శ్రీవిద్య విద్యార్థులు

ప్రజాశక్తి ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్

జూనియర్ ఇంటర్ ఫలితాలలో శ్రీ విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించారని, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో టౌన్ ఫస్ట్ వచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ ఎఎవి రమణరావు పేర్కొన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో చిత్రాంజలి 988, ఎన్ ప్రత్యూష 986, నిహారిక 986, శ్రీ వందన 984, కె.అను 978, సీనియర్ బైపిసి విభాగంలో శ్రీవాణి 965, నాగ హాసిని 944, వుమన్ గని 926, జూనియర్ ఎంపీసీ విభాగంలో స్పందన 465తో జిల్లా ఫస్ట్‌గా నిలిచిందన్నారు. కుమ్ముదిని 963, సోనిక క్రిష్ 463, రేణుక లక్ష్మి 463, భారతి 463, నిఖత 462 మార్కులతో విజయ దుందుభి మోగించారన్నారు. శ్రీ విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచడంతో వారి తల్లిదండ్రులకు డైరెక్టర్స్ శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహన్, దస్తగిరి అభినందనలు తెలిపారు.

కడప అర్బన్ : ఉత్తమ ర్యాంకులు సాధించిన అల్ హబీబా జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ పఠాన్ అక్తర్ ఖాన్

సచివాలయాల్లోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దముడియం

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాల్లోనే ప్రతిరోజూ మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యల ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమసలున్నా స్పందన కార్యక్రమంలో తెలపవచ్చన్నారు. స్థానిక సచివాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యల పట్ల పరిష్కారాన్ని పొందాలని సూచించారు. ఆ మేరకు స్థానిక సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)


లోకేష్‌ను కలిసిన నాగరాజు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ అరాచ పాలన, కక్ష సాధింపు చర్యలు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఆ మేరకు గురువారం ఆయన కర్నూలు జిల్లా మంత్రాలయంలో కొనసాగుతున్న పాదయాత్రలో లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మహిళలు ప్రత్యేకంగా నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ప్రజల కష్టాలు వారి సమస్యలు తెలుసుకుంటూ లోకేష్ పాదయాత్ర కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ వినోద్‌కుమార్ పాల్గొన్నట్లు తెలిపారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - వేంపల్లె (చక్రాయపేట)

నూతన బ్యాంకు భవనాన్ని ప్రారంభిస్తున్న నవనీత్ కుమార్

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ జనరల్ మేనేజర్, రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి కన్వీనర్ నవనీత్‌కుమార్ తెలిపారు. చక్రాయపేట మండలంలోని నాగుల గుట్టపల్లె (సురభి) గ్రామంలో గురువారం నూతన యూనియన్ బ్యాంకు భవనాన్ని, ఎటిఎం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు వ్యవసాయ, బంగారు రుణ పథకాలు మంజూరు చేస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇస్తుందన్నారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రుణ పథకాలైన ముద్ర యోజన, స్టాండ్ అప్ ఇండియా పథకం, జన సురక్ష బీమా పథకాలు కూడా విరివిరిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఖాతాదారుడు బ్యాంకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కడప రీజినల్ హెడ్ భాస్కర్, డిప్యూటీ రీజనల్ హెడ్ సుధాకర్‌రావు, ఎల్‌డిఎం దుర్గాప్రసాద్, తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, ఎంపిడిఒ శివారెడ్డి, ఎపిఎం గంగాధర్, బ్రాంచ్ మేనేజర్ సురేష్‌బాబు, ఖాతాదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి

ఎంపీ అవినాష్‌రెడ్డిపై విమర్శలు దుర్మార్గం

ప్రజాశక్తి - వేంపల్లె

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రారెడ్డి విమర్శలు చేయడం దుర్మార్గమని జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ కుటుంబంపై బురదజల్లేందుకు చౌకబారు విమర్శలను చేయడం శోచనీయమన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డిని గురువారం అరెస్టు చేస్తారని బిటెక్ చెప్పారని, సిబిఐకి ఏమైనా బిటెక్ ప్రతినిధినా లేక కోర్టు ప్రతినిధో మాకు అర్థం కావడం లేదన్నారు. అరెస్టు చేస్తారని ముందే బిటెక్ ఎలా చెప్తారని వారు ప్రశ్నించారు. సిబిఐని మేనేజ్ చేసే కెపాసిటీ టిడిపి నాయకుడు చంద్రబాబుకు ఉందని, అక్కడి నుంచి సమాచారం వచ్చిందని ప్రజలు అనుకొంటున్నట్లు తెలిపారు. ఎంపీపై లేని అభాండాలు వేసి ఆయన కుటుంబాన్ని టిడిపి నాయకులు అభాసుపాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డిని జైలుకు పంపించాలన్నదే టిడిపి నాయకుల ఆలోచన అన్నారు. బిటెక్ పులివెందులలో ప్రెస్‌మీట్ పెట్టకుండా ప్రతిసారి వేంపల్లెలోకి వచ్చి పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. టిడిపి నాయకులు ఇకనైనా ఎంపీపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో ఎంపిపి లక్ష్మి గాయత్రి, హజ్ హౌస్ డైరెక్టర్ మునీర్, యూత్ కన్వీనర్ రవిశంకర్‌రెడ్డి, ఎంపిటిసిలు బ్రహ్మయ్య, హబీబ్, కటిక చంద్రశేఖర్, మటన్ బాబా, నాయకులు పాల్గొన్నారు.

జడ్జికి ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి షేక్ బాబా ఫక్రుద్దీన్‌కు జమ్మలమడుగు బార్ అసోసియేషన్ ఆత్మీయ వీడ్కోలు గురువారం సాయంత్రం పలికింది. ముందుగా జడ్జి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఇక్కడికి వచ్చి మూడేళ్ల యిందన్నారు. బార్ అసోసియేషన్ సభ్యుల ఆత్మీయత, కల్మషంలేని వ్యకులని పేర్కొన్నారు. కేసుల పరిష్కారంలో డిఎస్‌పి నాగరాజు ఆయన బృందం, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది సహ కారం మరువ లేనివన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి,మురళీధర్‌రెడ్డి ప్రసం గించారు. జడ్జి కర్నూలు సివిల్ కోర్టుకు బదిలీ అయ్యారు.